ఐటిడిఎను బలోపేతం చేస్తాం: సీతక్క




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

భారీగా పెరిగిన బంగారం ధరలు...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 267 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 22 సెప్టెంబర్ 2024



- ఐటిఐల్లో సిలబస్ మార్పులు చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. సచివాల యంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ప్రజల విశ్వాసానికి తూట్లు

## తిరుమల లడ్డూ కల్తీపై కిషన్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని

వివరాలు 2లో

# 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

## సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సిఎం

## బిజెపి ప్రభుత్వం విచారణ జరపాలని కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న

వివరాలు 2లో



# ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిఅత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

# అమృత్ టెండర్లపై కెటిఆర్ దుష్ప్రచారం

- నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా
- లేకుంటే కెటిఆర్ రాజీనామా చేస్తారా
- కెటిఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని సవాల్ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లను గత ప్రభుత్వమే రూ.3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే

వివరాలు 2లో

# సింగరేణి కార్మికులకు లాభాల్లో కోత

**- కార్మికులకు అన్యాయం జరిగిందన్న హరీష్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కార్మికులకు ఇచ్చే లాభాల్లో తెలంగాణ ప్రభుత్వం కోత విధించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మొత్తం రూ.4,701 కోట్ల లాభంలో 33శాతం బోనస్‌గా ప్రకటించాలని భారాస డిమాండ్ చేస్తోందన్నారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పారని విమర్శించారు.'లాభాల వాటాల్లో 50శాతం కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని భారాస తీవ్రంగా ఖండిస్తోంది. రూ.4,701 కోట్ల లాభాలు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించడం వెనక ఆంతర్యమేంటి? ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా, గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం. రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరం (2014-15) లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను నాటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది' అని హరీశ్‌రావు అన్నారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

**- జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భాగ్యనగరంలో భారీ వర్షం పడుతోంది. నగరంలో కుండపోతగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం ధాటికి లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపో యారు.కోఠి, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయ ణగూడ, ముషీరాబాద్, సికింద్రాబాద్, హిమాయత్ నగర్, ముషీ రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడ, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కంటోన్మెంట్, నాగోల్, తార్నాక, నాంపల్లి, లక్డీ కపూల్, బంజా రాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్ట్రిక్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక ఆఫీస్‌ల నుంచి ఇంటికి వెళ్లే సమ యంలో వర్షం కురుస్తుండటంతో ఉద్యోగులు అవస్థలు పడుతు న్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదా రులు ఇక్కట్లు పడుతున్నారు.నగర వ్యాప్తంగా మరో గంట పాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలకు జీహెచ్ఎంసీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఎవరు బయటికి రావద్దంటూ జీహెచ్ఎంసీ హెచ్చరించింది.



## భారీగా పెరిగిన బంగారం ధరలు...



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంగారం ధరలు ఇవాళ భారీగా పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.820 పెరిగి రూ.75,930కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 750 పెరిగి రూ.69,600గా ఉంది. ఇక వెండి విషయానికొస్తే.. కేజీవెండిధరరూ. 500 పెరిగి ప్రస్తుతం రూ.98,000కి చేరింది.

## ప్రజల విశ్వాసానికి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఐటిడిఎను బలోపేతం చేస్తాం: సీతక్క




**ఆదిలాబాద్, సెప్టెంబరు 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి అమితమైన ప్రేమ అని మంత్రి సీతక్క అన్నారు. త్వరలో ఈ ప్రాంత సమస్యలను గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శనివారం ఉట్నూర్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీడీఏ నిధులకు నోచుకోలేదని.. తమ ప్రభుత్వంలో ఐటీడీఏను బలోపేతం చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ప్రాంతంలో ఆడబిడ్డలను పెళ్లిళ్లు చేసుకొని కొందరు భూములు రాయించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో దీనిపై నివేదికలను తెప్పించుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# భోనస్ సింగరేణి కార్మికుల హక్కు...

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్...

**కరీంనగర్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థ 2023-2024 ఆర్థిక సంవత్సరంలో రూ:4,701కోట్ల వాస్తవ లాభాలు ఆర్జించిన, రూ:2,412 కోట్లకు పరిమితం చేయడం కార్మికులను మోసం చేయడమేనని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.లాభాల నుంచి సింగరేణి అభివృద్ధి పేరుతో పక్కనపెట్టడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.ఆల్ టైం రికార్డు ఉత్పత్తి సాధించిన గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది కేవలం ఇరవై వేల రూపాయలేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని పేర్కొన్నారు. సగం లాభాల నుంచే కార్మికులకు భోనస్ ఇస్తున్నారని,గత పదేళ్ళలో ఇదే అతి తక్కువ భోనస్ అన్నారు.ప్రభుత్వం 2,289 కోట్ల భోనస్ కు ఎగ్గొట్టడం సరైంది కాదన్నారు.సింగరేణి సంస్థ లాభాలేమో 4,701 కోట్లు చూపించి కేవలం రూ,2,412 కోట్లలో 33 శాతం భోనస్ ను ప్రకటించారన్నారు.తాజాగా ప్రభుత్వం ప్రకటించింది 33 శాతం కాదని 16.93 శాతమే



అవుతుందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ళలో ఇలా ఎప్పుడూ జరగలేదని, వాస్తవంగా ప్రభుత్వం 4,701.కోట్ల లాభాకు భోనస్ ప్రకటించి ఉంటే కార్మికులకు భోనస్ కింద రూ,1400ల కోట్లకు పైగా దక్కేదని పేర్కొన్నారు. ఒక్కో కార్మికుడికి రెండు లక్షల రూపాయలకు పైగా భోనస్ రూపంలో వచేదని తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు యాభై శాతం గండికొట్టి ప్రచారం చేసుకుంటుందని....కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పొట్టగొడుతొందని అన్నారు.

# మానకొండూరులో పాడైపోయిన రోడ్లు బాగుచేయాలనీ సీపీఎం పార్టీ డిమాండ్..

- లింక్ రోడ్లను పునర్నిర్మానం చేయాలి
- సుంకరి సంపత్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు:మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లన్నీ శిథిలావస్థలకు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్లను పునిర్మానం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు.శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పోచంపల్లి గ్రామంలోని సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ కామ్రేడ్ గోరెమీ అధ్యక్షతన జరిగింది. సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి 2నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో జమ్మికుంట హైవే నుండి ఊటూరు గ్రామానికి వెళ్లే లింక్ రోడ్డు,మానకొండూరు నుండి లింగాపూర్ ,వెల్ది ,లక్మి పూర్ వేగురుపల్లి వరకు వెళ్లే రోడ్డు మొత్తం శిథిలమైపోయిందని



అన్నారు. లలితాపూర్ నుండి దేవంపెల్లికి వెళ్లే రోడ్డు గుంతల మయమైంది. చెంజర్ల నుండి గంగిపల్లి, కొండపల్కల, మద్దికుంట గ్రామాలకు వెళ్లే రోడ్లు పాడైపోయినవి వెంటనే వీటిని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మానేరు వాగు ఆనుకొని ఉన్న గ్రామాలలో ఇసుక లారీలు ట్రాక్టర్లు పరిమితికి మించి లోడుతో రోడ్డుపై ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్నాయి. చీకటైతె చాలు ప్రయాణికులు ఈ రోడ్లపై ప్రయాణం సాగాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోతున్న ప్రజలకు రక్షణ లేకుండా పోతుంది. లారీలు రోడ్లపై విచ్చలవిడిగా పోకుండా అధికారులు నియంత్రించక పోవడం వలన ప్రజలు అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నరూ. గ్రామాలలోని చిన్న రోడ్లపై పెద్ద లారీలు రావడం తో సాధారణంగా ప్రజలు ప్రయాణించే ఆటోలు, బైకులు, కాలినడకనడపలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇసుక లారీల పైన వెంటనే సంబంధిత అధికారులు పోలీసులు చర్యలు తీసుకోవాలనిఅన్నారు. ఆర్ అండ్ బి అధికా రులు వెంటనే రోడ్లను పరిశీలించి పునర్నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరినీ ఐక్యం చేసి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అబ్దుల్ ఘోరమియా శాఖ సభ్యులు అబ్దుల్ కరీం, ఫటాన్ బడా సాబ్, పటాన్ హెూలీ ,సయ్యద్ బడేసాబ్, హుస్సేన్, సాదుల్లా ,పటాన్ కరీంలు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ఇసుక లారీలే గ్రామానికి పోయేదెల...

- ప్రయాణికులకు తీవ్రయిబ్బందులు...
- పట్టుంచుకొని ప్రభుత్వ అధికారులు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజక వర్గంలోని మానకొండూర్ మండలంలోని ఊటూరు గ్రామంలో రోడ్డుపై ఇరువైపులా శుక్రవారం పార్కింగ్ చేసిన ఇసుకలారీలు,ప్రయానికులకు తుద్ర ఇబ్బందులు పట్టించుకోని అధికారులు. స్థానికులు తెలిపిన వివరాల్లోకి వెళ్ళితే కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూర్ మానేరు వాగు పోచమ్మ టెంపులు సమీపంలోని ఇసుక క్వారీ రీచ్ నుండి ఇసుక లోడింగ్ కోసం వస్తున్న లారీలు, మరో పక్కలోడ్ తో వెళ్తున్న లారీలు రోడ్డుపై ఎటు చూచిన రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర లారీలు ఉండటం వివిధ రకాల పనులకు వచ్చు,వేళ్ళు వారికి దారి ఇవ్వకుండా ఉండటం ప్రజలకు, ప్రయానికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్థులు మాట్లాడుతూ గతం లో వేగురుల్లి ఇసుక రీచ్ క్వారీలారీలు ఓవర్ లోడ్ తో ఊటూర్ మీదుగా వెళ్లడం పై మా రోడ్డు పూర్తిగా చెడిపోవడంపై పలు మార్లు గ్రామస్థులం అడ్డుకోవడం కూడ జరిగింది. అప్పటి ఇసుక రీచ్ వారు చెడిపోయిన రోడ్డును బాగుచేస్తామని చెప్పి . మాటతప్పారని అప్పటినుండి మా గ్రామస్థులు చెడిపోయిన రోడ్డును బాగుచేయాండని పలు మార్లు నిరసనలు, ఎన్నో సార్లు దిశ పత్రికలో మా రోడ్డును బాగుచేయాండని వార్తలు వచ్చిన ఇప్పటికి పట్టించుకున్న పాపానా పోలేదు. మాకు ఉన్నదే ఒక్కగానొక్క సింగిల్ రోడ్డు గత వేగురుల్లి ఇసుక రీచ్ లారీలు చేసిన గుంతల మాయంగా మారిన రోడ్డు పై స్కూల్, కాలేజ్ విద్యార్థులు,ప్రయాణం చేస్తారు. చుట్టుపక్కల గ్రామంలో స్టేట్ బ్యాంక్, పోస్టఫీస్, పనులపై ప్రజలు వారి నిత్యావసరాలకు మా గ్రామానికి వస్తుంటారు మేము పోతుంటాము. మాకు ఇసుక లారీలతో చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నిరుద్యోగులు గ్రామం నుండి జీవనోపాధి కోసం నిరుద్యోగులుయువతీ యువకులు నిత్యం కరీంనగర్ పట్టణానికి ఈ రోడ్డుపై ప్రయాణం పోయి వస్తుంటారు. రోడ్డుకు ఇరువైపుల ఇసుక లారీలు ఇక ప్రయాణికులు లారీలు పోయేవరకు ఆగాల్సిందే. చేసేదేమిలేదు.కొన్ని కొన్ని రకాల పనులకు సమయం లేటవుతుండటం ఇబ్బందులు గురైతున్నామని అన్నారు.ఊటూర్ రోడ్డుపై భారీగా పార్కింగ్ చేయడం, మరోపక్క లోడ్ తో వెళ్లే లారీలు రెండు వైపులా లారీలే.. చేసేదేమిలేక ప్రయాణిలుకు ఎవ్వరికి చెప్పాలో తెలియని అయోమయంలో ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పంధించి లారీల బేడదనుండి కాపాడాలని కోరుతున్నారు.



## 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.

## అమృత్ టెండర్లపై కెటిఆర్ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కేవలం రూ.3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ.39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ.54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి వివరించారు.కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఒక వేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు పొంగులేటి. టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి దిక్సూచి కొండా లక్ష్మణ్ బాపూజీ

**• మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల దిక్సూచిగా కొండా లక్ష్మణ్ బాపూజీ నిలిచారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం బాల సముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ కార్యక్రమాల నిర్వహనకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కేసీఆర్, జయశంకర్ గారులతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వారికి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూ జీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమొద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, హసన్‌పర్తి మండల నాయకలు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కక్షిదారులు లోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కక్షిదారులు తమ వీలును బట్టి రాజీపడదగు తమ కేసులను జాతీయ లోక్ అదాలత్ లో ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని, కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ, హనుమకొండ ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి అన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తేదీ 28.09.2024 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో, నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించు కునేలా సిద్దం కావాలని కోరారు.జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదు లతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1477 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 1366, ఎన్.ఐ.యాక్ట్ - 19, ఎం.ఎ.సి.టి.- 55, ల్యాండ్ అక్విజిషన్ -04, మనీ రికవరీ-09, అదర్ సివిల్ -44, ప్రీ-లిటిగేషన్ ఎలక్ట్రిసిటి కేసులు- 2200, బ్యాంక్ కేసులు - 1451, బి.ఎస్.యన్.ఎల్. కేసులు-212 అని తెలిపారు.హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1044 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 737, ఎన్.ఐ.యాక్ట్ - 74, ఎం.ఎ.సి.టి.- 47, బ్యాంక్ రికవరీ-18, వివాహ సంబంధిత-76, అదర్ సివిల్ -92, ప్రీ-లిటిగేషన్ బ్యాంక్ కేసులు - 747, బి.ఎస్.యన్.ఎల్. కేసులు-269. అని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీ-లోక్ అదాలత్ లో ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రి-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయ సహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తున్నామన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి

**• టెక్స్టైల్ పార్కుకు బాపూజీ పేరు పెట్టడం హర్షనీయం • పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలి కులస్తులు బాపూజీ విగ్రహానికి పూలమాలలు, నివాళులు**

**• మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ పోరాటయోధుడు,బీసీల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ విశేష కృషి మహానీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేడుకలను కులస్తులు ఘనంగా నిర్వహించారు. వరంగల్ కొత్తవాడ, హంటర్ రోడ్డులోని పద్మశాలి సంఘ భవనంలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి నేతలు పూలమాలవేసి నివాళులర్పించి జై మార్కండేయ జై పద్మశాలి నినాదాలతో పోరెత్తించారు. వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ.. బాపూజీ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం పద్మశాలి కుల బాంధవులకు ఉందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పిలుపునిచ్చారు. బీసీ సమాజం మరిచిపోలేనిదని అన్నారు. బీసీల ఐక్యత కోసం, బీసీల రాజ్యాధికారం కోసం పోరాడిన వ్యక్తి, తెలంగాణ యోధుడు కొండా లక్ష్మణ్ బాబుజి అని గుర్తుకు చేశారు. వరంగల్ లోని టెక్స్టైల్ పార్కు లక్ష్మణ్ బాబుజి పేరు పెట్టడం హర్షనీయమని చెప్పారు. అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆయన ఆలోచనలు, ఆశయాలను తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పద్మశాలీలు రాజకీయంగా మరింత పరిణితి చెందాలని, భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మూత్ర శాలలు నిర్మించండి

**• కలెక్టర్ సత్య శారదా దేవికి వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్**



**వరంగల్ ప్రతినిధి: సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. అనంతరం డీ స్ పీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మేకల సుమన్ మాట్లాడుతూ.. వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించి, అందులోనే శాశ్వతమైన అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో భవనం నిర్మించాలని, రాయపర్తి మండల కేంద్రంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ లో పర్మినెంట్ డాక్టర్ ని, వైద్య సిబ్బందిని భర్తీ చేయాలని, రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మూత్రశాలలు వెంటనే నిర్మించాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మేకల సుమన్, జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయిబాబా, డీ ఎస్ పి జిల్లా నాయకులు రొడ్డ మురళి కృష్ణ, సిలువేరు రవి, దామెర శ్రవణ్, మంతెన బాబు, యాకుబ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఇంఛార్జి పురెల్ల విష్ణు, తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి

**• 23 నుంచి 28 వరకు సంరక్షణ కేంద్రాల తనిఖీ**

**• అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఈ నెల 23 నుండి 28 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు.ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి మాట్లాడుతూ.. హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె లలితా దేవి మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక,శిశు గృహ మేనేజర్ డి నగేష్, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, కౌన్సిలర్ మాధవి, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ బారత్ అభియాన్ కార్యక్రమము




**కురవి, సెప్టెంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మహబూబాబాద్ ప్రిన్సిపాల్ ఎం.లీల అధ్యక్షతన బీఎస్సీ, నర్సింగ్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులు విద్యార్థిని, ఉపాధ్యాయులు స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాని శనివారం రోజున ఎన్ఎస్ఎస్ విభాగం కురవి ఆలయ ప్రాంగణం, బస్టాండ్ , మార్కెట్ ఏరియాలో ప్లాస్టిక్ సేకరణ చేశారు. దీనితోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా కురవి గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలకు పర్యావరణ పరిశుభ్రత నినాదాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున తెలియజేశారు. స్టాఫ్ రమాదేవి, శ్రీరిష, రామారావు, చంద్రరీక, రోహిణి,హరిణి,నవత, తదితరుల పాల్గొన్నారు.

## గాంధీ భవన్ ప్రారంభమైన జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జిల్లాల సమీక్ష సమావేశం సమావేశంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి,దీపా దాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండ సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జ్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, అనుబంధ సంఘాల బాద్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాను పోషణ లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి రాజమణి**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరోగ్య శాఖ వారి సమన్వయం తో జిల్లా లో పి హెచ్ సి స్థాయి నుండి 0-6 సంవత్సరాల పిల్లల పోషణ లోపం గుర్తించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని రాజమణి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. లలిత దేవి మాట్లాడుతూ.. జిల్లా లో ప్రతీ వారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాము అని, రక్తహీనత శిభిరాలను నిర్వహించి గర్భిణీ, బాలింతలు మరియు కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహిస్తామని, జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి డి పి వో లు సూపర్వైజర్స్, పోషణ్ అభియాన్ టీం పాల్గొన్నారు.

## శ్వేతార్కలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో వరంగల్ దర్శన్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ బచ్చు సింధు ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 100 మంది దాక కాజీపేట పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు పాల్గొన్నారు.



## సీతారామ్ ఏచూరి సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు...



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రవీంద్రభారతిలో సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు ఉద్యమం నేత సీతారాం ఏచూరి సంస్మరణ సభ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ పాల్గొని సీతారాం ఏచూరి వారి జీవితకాలం నిరుపేద ప్రజలకు అండగా నిలబడ్డాడు అలాంటి మహానుభావుడు ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరమని క్రింది కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సిపిఐ ఎం జాతీయ కార్యదర్శిగా ఎదిగిన గొప్ప నేత సీతారాం ఏచూరి ఈ రోజు వారి సంస్మరణ సభ లో పాల్గొన్న వారు ఏ బ్లాక్ అధ్యక్షులు బబ్లూ, మచ్చల విష్ణు, గుంజ ఆంజనేయులు, హరి, ఉదయ్, బైండ్ల శ్రీనివాస్, శరత్, విశ్వనాథ్, షేక్ ఇబ్రహీం,పాల్గొన్నారు.

## అప్పనంగా అమ్మేశారు కార్యకర్తలకే కట్టబెట్టారు...

### - సొంత కార్యకర్తల దగ్గరే వసూళ్లకు తెర లేపిన నాయకుడు...



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిరిసిల్ల నియోజకవర్గంలో రేషన్ డీలర్ల నియామకాల్లో అవకతవకలు కాంగ్రెస్ ఇంచార్జి రాసిచ్చిన పేర్లనే ఆమోదించిన కలెక్టర్ ఎలాంటి నిబంధనలు పాటించకుండా అర్హులను పక్కన పెట్టి మరి అనర్హులకు డీలర్షిప్ లు కట్టబెట్టిన వైనం బహిరంగంగా కాంగ్రెస్ కార్యకర్తలే విమర్శించడం గమనార్హం.

## యాద్గార్ పల్లిలో ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 21,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధిలోని యాద్గార్ పల్లి గ్రామ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని నిమర్జన వేడుకలను పురస్కరించుకొని కన్నులపండుగగా నిమర్జనం వేడుకలను యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నిమర్జనం వేడుకలను పురస్కరించుకొని యూత్ అసోసియేషన్ సభ్యులు ఒకే రకమైన వస్త్రధారణ ధరించి కోలాహాలంగా వేడుకలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు గాలిగాళ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి, దయారా బాల్ నరసింహ,ఉపాధ్యక్షులు మరకల ఎల్లం,గండి మహేష్,జాయింట్ సెక్రెటరీ,కొమ్ము అర్జున్,కోశాధికారి దయారా శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్, దయారా సతీష్,ప్రధాన కార్యదర్శి మరకల వెంకటేష్,కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగారిగె గ్రామానికి చెందిన మండల యువజన కాంగ్రెస నాయకుడు బండారి సురేష్ తండ్రి బండారి సదయ్య గుండెపోటుతో మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి గ్రామానికి వెళ్లి సదయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి అధైర్య పడకండి అని కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించి అంతక్రియలో పాల్గొన్నారు వెంట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య , నల్ల రాజిరెడ్డి, బుచ్చిరెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..



## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### ● పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్క పద్మశాలి బిడ్డ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్ హక్ కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య పేర్కొన్నారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ సమీపంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మన్ అన్నారు. పద్మశాలి కుల అభివృద్ధి కోసం హైదరాబాదులో రాజ్ మహల్ భవనం నిర్మాణం చేపట్టి పద్మశాలీల ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగిన వ్యక్తి పద్మశాలి ముద్దుబిడ్డ కావడం గర్వకారణం అని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా పద్మశాలీలు ముందుకు పయనించేలా సహాయ సహకారాలు అందించుకొని ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రాంత ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, అడ్ హక్ కమిటీ సభ్యులు డివిఎస్ మూర్తి, పెగడ చందు, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాల అధ్యక్షులు చిప్ప భాస్కర్, గుండా మురళి, కామని రాజేశం, కొండి సతీష్ కుమార్, మామిడి కనకరాజు, ఆడెపు శంకరయ్య, కొండబత్తుల మల్లేశం, ఆడెపు కనకయ్య, దిడ్డి సత్యనారాయణ, అడిచెర్ల లక్ష్మణ్, దిడ్డి రాజయ్య, బూర్ల ధనుంజయం, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకై ఐక్యంగా ఉద్యమిద్దాం...

### ● కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదాం

### ● ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం




**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరిఖనిలో పెద్దపల్లి కరీంనగర్ మంచిర్యాల జిల్లాల ఐ.ఎఫ్.టీ.యు,ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐ.ఎఫ్.టి.యు,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అత్యంత నిరాంక సంఘాల కార్మిక చట్టాలను కాలరాస్తున్నది. నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించిన లేబర్ కోడ్లను బలవంతంగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నది. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును అందులో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సొమ్మును ప్రైవేటు వారికి అప్పగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. సంక్షేమ బోర్డును ప్రైవేటీకరించేందుకు సిద్ధమవుతున్నది. 2017 నుంచి వేతనాల సవరణ లేక కాంట్రాక్టు కార్మికులంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కనీస వేతనాలను ఇంతవరకు సవరించలేదు. కార్మిక వర్గం ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను త్రిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. బలమైన ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పుకొట్టగలుగుతాం. డిసెంబర్ 23న దేశవ్యాప్తంగా జరిగే బ్లాక్ డేను కార్మిక వర్గం ఐక్యంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఐ. ఎఫ్. టీ.యు, రాష్ట్ర నాయకులు తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, ఆడెపు శంకర్ మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, భీమయ్య, తూళ్ళ శంకర్ గొల్లపల్లి చంద్రయ్య, గుమ్మడి వెంకన్న, కమలాకర్ ,లింగయ్య , సదానందం, లక్ష్మణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ అన్నారపు నాగరామాచారి జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ అన్నారపు నాగ రామాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . బీసీ యువజన సంఘం నాయకులు సంక్షేమ సంఘం నాయకులు మరియు విద్యార్థి సంఘాలు అందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో పిండి పోలు రామ్మూర్తి , పోతగాని రమణ , మోడం పాపారావు , మహేష్ , అరుణ్ , వంశీ , రవికుమార్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం లకారం ట్యాంక్ బండపై ఉన్న స్వర్గీయ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు , తెలంగాణ తొలి దశ , మలిదశ పోరాట వీరుడు తెలంగాణ రాష్ట్రం కోసం , మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా రాజీనామా చేసిన , తెలంగాణ జాతిపిత , పద్మశాలి ముద్దు బిడ్డ అని నాయకులు కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు , ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండలరావు , యువజన విభాగం అధ్యక్ష కార్యద ర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి ఇంజ మూరి సంధ్యారాణి , గుడ్ల శీను , రచ్చ శీను , మసనం శివ , పంతంగి అశోక్ , పారుపల్లి సత్యనా రాయణ , మసనం సీతారామయ్య , బోగా గిరి , జీవీర్ , పాపారావు , కుసుమ రాము , జెల్లా రామ్మూ ర్తి , యలగందుల సత్యనారాయణ , స్వర్గం పుల్లయ్య , దాసరి వెంకటేశ్వర్లు , గుర్రం కవి తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్వర్యంలో ఆర్డీవోకీ వినతి



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం పక్షాన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వంగా చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని నాయకులు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అనేక వర్గాలకు పెద్దపీట వేస్తుందని., అలాగే తెలంగాణ ఉద్యమకారుకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఎక్కటి సంజీవరెడ్డి, మాజీ జెట్.పి.టి.సి,అరుకాల విరేషలింగం, ఊకంటి మల్లాచారి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు జవ్వాజి కుమార్(జే.కె), కొమ్ము అశోక్, అన్నం ప్రవీణ్, దబ్బట రాజు, ఆకుల రాజేందర్, మల్లేష్, మూడెడ్ల కుమార్, కంది దిలీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజిగిరి శ్రీకాంత్, మద్దూరి శంకరయ్య, వాసాల రామస్వామి, రాం చంద్రమౌళి, రజినికాంత్, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవానికి "బాపూజీ" ప్రతీక...

### ● మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ...



**మానకొండూర్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెనుకబడిన తరగతులు, తాడిత పీడితవర్గాల ఆత్మగౌరవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతీక అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బడుగు,బలహీనవర్గాల ఉద్ధరణకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసి కృషి మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశల్లో సాగించిన పోరాటాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోషించారని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన, తెలంగాణ అస్థిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసింది కూడా ఆయనేనని, ఆయనొక ఉద్యమ కెరటమని ఎమ్మెల్యే కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు పాటుపడాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనకు, బడుగుల అభ్యున్నతికి చేసిన కృషిని, ఆయన త్యాగాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తోందన్నారు. ఇటీవల హైండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా ఈ నెల 27న జరుగనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు సీఎస్ శాంతికుమారి కి ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21 లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు

### ● రఘును అభినందించి, సత్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్..




**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్21(పిసి.డబ్ల్యూన్యూస్):** సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్టాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది. ఈవిషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్‌లో ఫ్రూట్స్ పంపిణీ

### - అలాగే వివిధ అనాధ ఆశ్రమాలలో అన్నదాన వితరణ కార్యక్రమం



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసారం సమితి కో కన్వీనర్ అన్నరపు నాగ రామాచారి పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ లో తెలంగాణ రాష్ట్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గుత్తా చంద్రశేఖర్ , అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఫ్రూట్స్ పంపిణీ చేశారు . అలాగే వివిధ అనాధ ఆశ్రమాలలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ అయ్యి మూడు నెలలైనా రైతులకు పట్టా బుక్కులు ఇవ్వడంలో అధికారులు విఫలం..

**● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్....**



**చిట్యాల,సెప్టెంబర్21(పిసి.డబ్ల్యూన్యూస్):** మండల కేంద్రంలో మాట్లాడుతూ రైతులు జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని పట్టా బుక్కులు రాక మూడు నెలల నుండి ఎదురుచూస్తున్నారు పోస్ట్ ఆఫీస్ ద్వారా వస్తాయిఅని చెప్పేసి అంటున్న అధికారులు ఇప్పటివరకు ఎక్కడ ఏ పోస్ట్ ఆఫీస్ లో కూడా వచ్చిన దాకాలు కానరావడం లేదు రైతులు ఆశతో బ్యాంకు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు వన్ బి తీసుకపోతే బ్యాంకు వాళ్ళు రుణాలు ఇవ్వడం లేదు పట్టా బుక్కు ఉంటే ఇస్తామని తేల్చి చెప్పిస్తున్నారు తక్షణమే పట్టా బుక్కులు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం ధరణిలో మార్పులు చేస్తామని అన్న ప్రభుత్వం చేయడంలో నిర్లక్ష్యం చేస్తా ఉంది సన్న చిన్న కారు రైతుల భూములు పట్టాలు గాక కొన్ని సంవత్సరాలుగా భూమిలో కాస్తులో ఉంటున్నారు కానీ ఉన్న వారి పేరు మీద పాని నకల్లో ఆ సర్వే నెంబర్లో భూములు ఉండడం లేదు వేరే వారి పేరు మీద ఉంటున్నాయి మా భూములకు పట్టాలు కావాలని గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలు లేదు ఈ ప్రభుత్వమైనా మళ్లీ సాదా బైనామ తీసుకొచ్చి పట్టాలిస్తాదని ఆశతో ఎదురుచూస్తున్నారు జిల్లా కమిటీ సభ్యులు కసర వేణి కుమార్ సాదా శ్రీనివాస్ ప్రకాష్ పాల్గొన్నారు

## కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**● ఆడేపు సంపత్ డిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ....**



**టేకుమట్ల,21(పిసిడబ్ల్యూ న్యూస్):** బి సి కులాల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయంగా ఎదిగిన కాంగ్రెస్ పార్టీ మహా నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ మాజీమంత్రి వర్యులు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు,తెలంగాణా జాతిపితగా పిలవబడ్డ పద్మశాలి ముద్దుబిడ్డ స్వర్గీయ "శ్రీ కొండా లక్ష్మణ్" బాపూజీ 12 వ వర్ధంతిని టేకుమట్ల మండలంలో చేనేత సహకార సంఘాల నాయకులు,చేనేత కార్మికులు, మరియు పద్మశాలి కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం చేనేత కార్మికులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అవార్డు లు ఇవ్వడం ద్వారా చేనేత కళాకారుల ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుంది అని, మొన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఐఐఎచ్ టి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్మ్ టెక్నాలజీ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ప్రతిపాధించి పద్మశాలి ల పట్ల తన అంకిత భావాన్ని చాటాడు అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి యావత్ పద్మశాలి సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు వంగ నరేష్ మండల పద్మశాలి నాయకులు దూడం రాములు ,పోలు రమేష్, మాచర్ల రాజేష్, మచ్చగిరి సారయ్య ,మాచర్ల రాజమౌళి, పెంట రంజిత్ ,పెంట రమేష్ ,పెంట వేణు, కోమాకుల హనుమంతు, పల్లెవెన సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి, సీఐలకు సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

**- శాంతి ర్యాలీలు..సదస్సులు సమసమాజ నిర్మాణానికి మార్గ నిర్దేశం కావాలి**

**- కరీంనగర్ పట్టణ ఏసిపి గోపతి నరేందర్ సందేశం...**



**కరీంనగర్, సెప్టెంబర్ 21(పిసి డబ్ల్యూ న్యూస్):** వివిధ సందర్భాలలో నిర్వహించే మిలాదున్నబి ఆధ్యాత్మిక సదస్సులు, శాంతి ర్యాలీలు ఆదర్శవంతమైన సమ సమాజ నిర్మాణానికి మార్గ నిర్దేశకత్వం కావాలని, సామాన్య ప్రజలు అసహనానికి లోను కాకుండా, అసౌకర్యానికి గురి కాకుండా, మంచికి మార్గం వేసే విధంగా సంకేతాలు వెళ్లాలని కరీంనగర్ నగర ఏసిపి గోపతి నరేందర్ అన్నారు. శనివారం సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి ఏసీపీ నరేందర్ కు, వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్, టూటౌన్ విజయ్ కుమార్, మహిళ టౌన్ శ్రీలత, వన్ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ లకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. పోలీసు శాఖ ఇచ్చిన గడువు ప్రకారం, సరైన సమయానికి, పోలీసులు సూచనలు పాటిస్తూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా మిలాదున్నబి జల్సా, నాత్, దరూద్ కి మహిఫిల్, ఖసీదా బుర్దా షరీఫ్ సదస్సులు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రినీ, ఏసిపి నరేందర్ శాలువాతో ప్రతిగా సన్మానించారు. సమాజానికి మంచిని పంచే వారు, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించే వాళ్లు ప్రభుత్వం దృష్టిలో, అధికారుల దృష్టిలో చిరస్థాయిగా గుర్తుండి పోతారని చెప్పారు. ఇలాంటి వారికి పోలీసు శాఖ ఎప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కమిటీ సభ్యులు మౌలానా ఖయ్యూం జియాయి, మౌలానా సలాహుద్దీన్ మిస్బాహి, సులేమాన్ మన్సూర్ తవక్కలి, యూసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, అబ్బాస్ హుస్సేన్, హాబీబ్ ఖాద్రి, హాఫిజ్ ఖాజా బాబా, ఆయుబ్ ఖాన్, యూసుఫ్ బేగ్, సోహైల్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పలు గ్రామాల విలీనానికి ప్రతిపాదనలు


PONNAM PRABHAKAR
M.A LLB
Minister for Transport, BC Welfare,
Government of Telangana

PONNAM PRABHAKAR

**కరీంనగర్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని పలుగ్రామాల విలీనం చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. కరీంనగర్ శివారు 10 కిలోమీటర్ల మేరలో ఉన్న గ్రామాలైన చింతకుంట, లక్ష్మీపూర్, మల్కాపూర్, బొమ్మకల్, దుర్శేడ్ గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదనలు పంపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు విలీనం వద్దంటూ కోరుతున్నారు. గ్రామపంచాయితీలో ఇప్పటికీ అభివృద్ధి చెందలేదని కార్పొరేషను కలపవద్దని కోరుతున్నారు.

## గొప్పగా గురజాడ 162వ జయంతి వేడుకలు

**● చీఫ్ గెస్టుగా ఎన్‌పిఆర్‌డి అధ్యక్షులు వెంకటేష్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్21(పిసి.డబ్ల్యూన్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇస్ట్ కమలానగర్ లో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి సంఘసంస్కర్త గురజాడ అప్పారావు 162 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు గారు 1862 సెప్టెంబర్ 21వ తేదీన విశాఖపట్నంలో జన్మించారు. గురజాడ అప్పారావు తెలుగు భాషను వాడుక భాషలో ప్రజలందరూ అర్థమయ్యే రీతిలో అనేక కవితలు రాశారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని దేశానికి గొప్ప అర్థాన్నిచ్చారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటమే కాకుండా ఆచరణలో చేసి చూపించారు. ముఖ్యంగా ఆనాటి సాంఘిక దురాచారమైన కన్యాశుల్కాన్ని నాటక ప్రదర్శన ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా ఇంగ్లీషులో కవితలు అనేక రూపాలలో ప్రజలను చైతన్య పరిచే అన్ని అంశాలను తీసుకొని సంఘసంస్కర్తగా, అభ్యుదయ రచయితగా నూతన వరవడిని సృష్టించారు. వారు నేటికి ఆదర్శప్రాయులని తెలియజేశారు.ఎన్ పి అర్ డి అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతు గురజాడ అప్పారావు ఆదర్శనీయులని అన్నారు. అనంతరం అందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, ఉన్నిక్రిష్ణన్, శివరామకృష్ణలు పాల్గొన్నారు.

## భర్త వేధింపులకు తట్టుకోలేక గృహిణి ఎమ్మెల్యేకి వేడుకోలు

**● స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**● తక్షణమే చర్యలు తీసుకోవాలని సీఐకి ఎమ్మెల్యే ఆదేశం**



**బయ్యారం, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు కోరం కనకయ్య బయ్యారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. పర్యటనలో బాగంగా శనివారం మండల కేంద్రంలో రైతు సహకార సంఘ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశంలో మాటమంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్సులాపురం గ్రామానికి చెందిన బయ్య మౌనిక తన భర్త మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ,పిల్లలను పట్టించుకోకుండా తిరుగుతున్నాడని,తన భర్త నుండి వేరుగా ఉంటూ పిల్లలను పోషించుకుంటున్నా వేధింపులు తప్పడం లేదని,నా భర్త తో నాకు ప్రాణహాని ఉందని,అతనిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని రోదిస్తూ ఎమ్మెల్యే ముందు తన గోడు విన్నవించుకుంది.దీనిపై ఎమ్మెల్యే స్పందించి మహిళ భర్త పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. **పోడు రైతుల విన్నపాలు...** అదే విదంగా మండలంలో రుణ మాఫి అయిన రైతులు, గతంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పహానిల పై రుణం పొంది మాఫి కానీ రైతుల విషయంలో వారి సాగు భూములకు ధరణి పట్టా(ఆర్ ఓ ఆర్) పాస్ బుక్ లు రాక పోవడంతో బ్యాంక్ లో ఉన్న రుణం మాఫీ కాక ,కొత్త రుణం అందడం లేదని కస్తూరి నగరం మహిళా రైతు ఎమ్మెల్యే ఎదుట తన గోడును వెళ్ల బోసుకుంది.ఎమ్మెల్యే దీనిపై క్యాబినెట్ లో ప్రస్థావించి బయ్యారం మండల రైతులకు న్యాయం చేస్థామని హామి ఇచ్చారు. తులారం కాలువ గండ్లు పడ్డాయాని వాటిని పునరుద్ధరణ చేసి రైతులకు సాగు నీరు అందించాలని గౌరారం,వినోభనగర్ రైతులు ఎమ్మెల్యే ను కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి,సీఐ రవి కుమార్,కంబాల ముసలయ్య, వెంకటపతి,నర్సయ్య,రాకేష్,,తొట్టి కృష్ణ,మండల పోడు రైతులు ఉన్నారు.

## 23న బ్లాక్ డేను జయప్రదం చేయండి

**● అఖిలపక్ష కార్మిక రైతు సంఘాల నాయకుల పిలుపు**

**ఖమ్మం సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కిసాన్ సంయుక్త మోర్చా ఎస్కేయం ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 23న దేశవ్యాప్త బ్లాక్ డే ను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. మంచికంటి భవన్ నందు అఖిల పక్ష కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం ఇప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలతో పాటు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగబోదని వారు స్పష్టం చేశారు. రైతు సంఘాలతో జరిగిన చర్చలలో కనీస ధరను ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎందుకు ప్రకటించలేదు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల జండాలతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ డేను నిర్వహిస్తున్నారని ఖమ్మంలో కూడా ఈనెల 23వ తేదీన బ్లాక్ డే నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదే లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య ,వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్ రావు, ఐఎన్టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, షేక్ అపజల్ సీఐటీయూ జిల్లా నాయకులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌బిటిలకు దరఖాస్తుల ఆహ్వానం

**- చిట్యాల ఆదర్శ పాఠశాల కళాశాల, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రమేష్**

**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్, భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో( మోడల్ స్కూల్) గంటల ప్రాతిపదికన ఆంగ్ల మాధ్యమంలో పనిచేయుటకు దరఖాస్తులు కోరుతున్నారు. పి.జి.టివిభాగంలో పొలిటికల్ సైన్స్ -1ఎకనామిక్స్ -1టి.జి.టి. విభాగంలో తెలుగు -1 ఇంగ్లీష్ - 1 సోషల్-1సబ్జెక్టులు ఖాళీగా ఉన్నాయని వీటికి పి.జి.టి లు తొమ్మిదవ తరగతి నుండి,, 12వ తరగతి వరకు బోధించవలసి ఉంటుంది. టి.జి.టి.లు ఆరో తరగతి నుండి 8వ,తరగతి వరకు బోధించ వలసి ఉంటుందని తెలిపారు. పీ.జీ.టీ దరఖాస్తుదారులు, తమకు సంబంధించిన సబ్జెక్టులలో పీజీ బీఈడీ, పూర్తి చేసి అర్హత కలిగి ఉండాలి టీజీటీ దరఖాస్తుదారులు డిగ్రీ. బిఈడి. టెట్ అర్హత కలిగి ఉండాలి అని అన్నారు దరఖాస్తులు ఈనెల 24-9-2024.వరకు స్వీకరిస్తామని తెలిపారు.

## వరద బాధితులు కాలనీ వాసులకు చీరలు , రైస్ బ్యాగుల పంపిణి



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** కవిరాజ నగర్ 11వ డివిజన్ రోడ్ నెంబర్ 14 ,15, లో వరద బాధితులకు బండివిజయ ప్రజా ప్రనిది ధ్వరా సమక్షంలో మహిళా వరద బాధితులు కాలనీ వాసులు కు చీరలు , రైస్ బ్యాగులు పంపిణి చేసారు. జిల్లా ప్రజా ప్రతి నిది కేసరీ పద్దమజా రెడ్డి , ప్రముఖ మహిళా మండపు విజయ లక్ష్మి , అవాడి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కే స్ నాయుడు మరియు కాలనీ మహిళ , సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 28న జాతీయ మెగా లోక్ అదాలత్

**- గంగాధర ఎస్సై జి నరేందర్ రెడ్డి**



**గంగాధర, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోఈనెల 28న కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో జాతీయ మెగా లోక్ అదాలత్ ఉంటుంది అని కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై జి నరేందర్ రెడ్డి గారు అన్నారు శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడినారు చిన్న చిన్న కేసులకు కోర్ట్ ల వెంబడి తిరుగుతూ తమ విలువైన సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని సూచించారు. కచ్చిదారులు ఒకరినొకరు అర్థం చేసుకొని ఇరువర్గాలు గంగాధర పోలీస్ స్టేషన్ లో వస్తే వారి కేసులు పరిష్కరించుకోవచ్చని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డితెలిపినారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబరు 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్ పుట్టినరోజు సందర్భంగా కల్వరి టెంపుల్ వారి సహకారంతో ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు మరియు ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో కల్వరి టెంపుల్ సతీష్ వారి బృందంతో కలిసి వరద బాధితుల 50 కుటుంబాలకు ఐదు కేజీల రైస్ , కేజీ ఆయిల్ ప్యాకెట్ , కేజీ గోధుమపిండి , కేజీ రవ్వ , 1/2 కేజీ చింతపండు , రెండు కేజీలు ఉల్లిగడ్డలు , ఉప్పు ప్యాకెట్ , కారం ప్యాకెట్, పసుపు ప్యాకెట్ , కేజీ పంచదార వంటి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు . అనంతరం శాలువాలతో సన్మానించి కేక్ కటింగ్ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృథ్వి , స్థానిక సేవకుడు శ్రీనివాసరావు , సుధాకర్ , శ్రీనివాస్ రెడ్డి , ఎస్ కే నజీర్ , వినయ్ మరియు దైవజనులు పాల్గొన్నారు



## మాజీ సర్పంచ్ అప్పం మల్లక్కకు జర్నలిస్టుల నివాళులు



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని కొర్కిశాల మాజీ సర్పంచ్ కీ, శే,, అప్పం మల్లక్క. మొదటి వర్ధంతి వేడుకలను తన భర్త అప్పం భీమయ్య, కుమారులు అప్పం రమేష్, అప్పం సాగర్ లు తన నివాసం వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.హాజరైన జర్నలిస్టులు అప్పం మల్లక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కలలు కన్నా కొర్కిశాల గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మల సారయ్య, జర్నలిస్టులు క్యాతరాజు రజనీకాంత్, చెక్క శ్రీధర్, వేముల కిరణ్ గౌడ్, కట్కూరి ఐలయ్య, నిమ్మల భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, మొగుళ్ళపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, మణికర్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మల్కాపురం రాజేశం గౌడ్



**గంగాధర, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గట్టు బూతుకూరులో గత కొద్ది రోజుల క్రితం గ్రామంలో చనిపోయినటువంటి మారాజు లచ్చయ్య బొల్లాబత్తిని తిరుపతి వాళ్ల తండ్రి చంద్రయ్య గత వారం రోజుల కిందట చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి గంగాధర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్కాపురం రాజేశం గౌడ్ మరియు గట్టు బూతుకూరు గౌడ సంఘం అధ్యక్షుడు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ కుటుంబానికి 2100 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులు మరియు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**గంగాధర, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలం గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ మల్యాల గ్రామ శివారు లోని వ్యవసాయ బావిలో ఒక గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైంది, సుమారు 45 సంవత్సరాల వయస్సు, నీలం రంగు ప్యాంటు మరియు లేత నీలం రంగు ధరించి ఉంది. ఇట్టి గుర్తుతెలియని శవం మరణం పైన కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించనైనది. ఇట్టి శవం ఆచూకి తెలిసిన వాళ్ళు గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేందర్ రెడ్డి గారిని సంప్రదించగలరు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన మేయర్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కారుణ్య నియామకం కింద ఇద్దరు ఉద్యోగులకు మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తమ చేతుల మీదుగా నియామకపత్రాలను అందజేశారు, ఉప్పులేటి కొమురమ్మ, సంపత్ శ్యాంకుమార్లకు ఆర్డర్ పత్రాలను అందించారు. ఇప్పటి వరకు పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ కారుణ్య నియామకం కింద దాదాపు 40 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.



## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు1 62వ జయంతి



**కాప్రా, సెప్టెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి సంఘసంస్కర్త గురజాడ అప్పారావు 162 వ జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం 21 9 2024 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ గారు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఇక్కుహుజ్జుజ్ జిఈ ఉన్నజ్ ఉన్న. గొడుగు యాదగిరి రావు గారు మాట్లాడుతూ గురజాడ అప్పారావు గారు 1862 సెప్టెంబర్ 21వ తేదీన ఇంకో . గురజాడగ్ గ్ ను భూఆ తూ హంగ్ భుతూగ్ గ్ గారు తెలుగు భాషను వాడుక భాషలో ప్రజలందరూ అర్థమయ్యే రీతిలో అనేక కవితలు రాశారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని దేశానికి గొప్ప అర్థాన్ని అందరికీ తెలియజేశారు. దేశభక్తి గీతాన్ని రాసి ప్రజలకు అంకితం ఇచ్చారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటమే కాకుండా ఆచరణలో చేసి చూపించారు. ముఖ్యంగా ఆనాటి సాంఘిక దురాచారమైన కన్యాశుల్కాన్ని నాటక ప్రదర్శన ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా ఇంగ్లీషులో కవితలు అనేక రూపాలలో ప్రజలను చైతన్య పరిచే అన్ని అంశాలను తీసుకొని సంఘసంస్కర్తగా, అభ్యుదయ రచయితగా నూతన వరవడిని సృష్టించారు. వారు నేటికి ఆదర్శప్రాయులని తెలియజేశారు. వెంకటేష్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆదర్శనీయులని అన్నారు. అనంతరం అందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, ఉన్నిక్రిష్ణన్, శివరామకృష్ణ, గొడుగు యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి ఎన్సిసి దోహదం





**మొగలపల్లి, సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మోట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై సందర్శించారు. వీరికి అసోసియేట్ ఎన్సిసి చీఫ్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి పూల మొక్కతో సాదరంగా ఆహ్వానించారు. తదుపరి ఎన్సిసి క్యాడేట్స్ తో గౌరవ వందనం స్వీకరించారు తదుపరి ఎన్సిసి కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను, తరగతి గదులను , మైదానాన్ని పరిశీలించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ఎన్సిసి కెడేట్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్సిసి కమాండెంట్ కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై గారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి ఎన్సిసి దోహదపడుతుందని, క్రమశిక్షణ,విద్యార్థుల సత్ప్రవర్తనను పెంపొందించడానికి ఎన్సిసి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు మానసిక,శారీరక దృఢత్వం బాగుపడి చదువు మీద ధ్యాస పెరుగుతుందని ఎన్సిసి సర్టిఫికెట్ తో ఐఐటీ బాసర,పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్ ప్రవేశాలలో రిజర్వేషన్ ఉంటుందని తెలియజేశారు అలాగే వివిధ కాంపిటేటివ్ పరీక్షలలో ప్రత్యేకమైన రిజర్వేషన్ ఉంటుందని, పోలీస్ ,ఆర్మీ ఉద్యోగాలలో సులభంగా భర్తీ కావచ్చు అని తెలియజేశారు. తదుపరి పాఠశాల ఎన్సిసి చీఫ్ ఆఫీసర్ ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి గారు మాట్లాడుతూ మొట్లపల్లి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ఎన్సిసి లో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని వారికి ఎన్సిసి ద్వారా పై చదువులతోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు రాబోయే 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐఐటి, పాలిటెక్నిక్ లలో అత్యధిక సీట్లు సాధించాలని కోరారు. అనంతరం కమాండింగ్ అధికారి ని శాలువాతో ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సమావేశంలో జూనియర్ కమిషన్ ఆఫీసర్ ప్రేమ

## అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంథని బిల్ కలెక్టర్ సస్పెన్షన్: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అవినీతి ఆరోపణ నేపథ్యంలో మంథని మున్సిపాల్టీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.మంథని పట్టణ నివాసి సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సెప్టెంబర్ 19, 2024 నాడు బిల్ కలెక్టర్ రాజు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పిం చారు. ఇంటి పన్ను 50 వేలు పెండింగ్ ఉన్న నేపథ్యంలో పునః పరిశీలించే అంశంలో బిల్ కలెక్టర్ ను ఫిబ్రవరి 2024 నెలలో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సంప్రదించగా 25 వేల రూపాయలు చెల్లిం చాలని చెప్పారని, 14 వేల రూపాయల నగదు, ఫోన్ పే ద్వారా 11 వేలు చెల్లించిన తర్వాత ఇంటి పన్ను రసీదు కోరగా, 647 రూపాయలకు మాత్రమే ఇంటి పన్ను రసీదు అందించారని ఫిర్యాదులో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ తెలిపారు. సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న ఆధారాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. సస్పెన్షన్ కాలంలో బిల్ కలెక్టర్ మంథని హెడ్ క్వార్టర్ అనుమతి లేకుండా వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సుడా చైర్మన్...



**కరీంనగర్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి సందర్భంగా బైపాస్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు సారథ్యం వహించిన గొప్ప ఉద్యమ కారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోరండ్ల రమేష్, అడిచెర్ల శ్రీనివాస్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు కళ్యాణం సత్యనారాయణ, వడ్లకొండ వినయ్‌బీదన్నా సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్,ఇమ్రాన్,తిరుపతి,మూల జైపాల్, గంగుల దిలీప్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పేరు చెప్పి ఇసుక దంధా చేస్తే చర్యలు తప్పవు

● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుక దందా చేసేవారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేరును వాడుకొని ఇసుకదంధా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యేకు చెడు పేరు తీసుకువచ్చే వారిని కఠిన చర్యలు తీసుకోవాలని సంబందించిన అధికారులను శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు అధికారులను కోరారు. ఆయన మాట్లాడుతూ. మొగుళ్లపల్లి మండలంలో ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ..ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని రాజు మండిపడ్డారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని, కానీ ఎమ్మెల్యేకు చెడ్డపేరు తేవాలనే సంకల్పంతో ప్రతిపక్ష నాయకులు కొందరు వ్యక్తులతో ఇసుక మాఫియా ముఠాను ఏర్పాటు చేయించి. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ. సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ తతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి

- జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్




**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) సభ్యత్వాన్ని తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు.ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అన్ని మండలాల్లో కూడా మండలానికి ఒక ఇన్ చార్జిని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలను ఇప్పించడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐ జే యు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ,కార్యదర్శి రామ్ నారాయణ లు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ చేర్మేన్ కే .శ్రీనివాసరెడ్డి గారి ద్వారా జర్నలిస్ట్ లకు అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు.అంతేకాకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు పని చేసే హెల్త్ కార్డలను ఇవ్వబోతున్నారని తెలిపారు.జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గంతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కావున అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలని, నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతూ జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురాబోతున్న టీయూడబ్ల్యూజే(ఐజేయు)లో జిల్లాలో పనిచేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోని యూనియన్ అభివృద్ధి కి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ సామంతుల శ్యామ్ లు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జూ అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి ఘనంగా నివాళులు...



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తొలి ఉద్యమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప ప్రజాస్వామిక వాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఈరోజు స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుకునే స్థలాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బతుకమ్మ దసరా ఆడుకునే స్థలాలను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని గ్రామపంచాయతీ పరిధిలోని గల రాంనగర్ కాలనీ , వెంకట్రావుపల్లి, (%జ%)లో పరిశీలించి.అధికారులకు సూచించారు. వారి వెంట ఎం.పి.డి.ఓ .రామకృష్ణ , పంచాయితీ కార్యదర్శి రవికుమార్. చిలకల రాయకుమురు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ లకు పౌష్టికాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో పోషణ మాసం సందర్భంగా ఈ సెప్టెంబర్ 30 వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నాగారం లోని 18 వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరైనారు.చైర్మన్ మాట్లాడుతు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలోని చిన్నారుల్లో మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి పోషణ్ అభయన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారు.ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమం లో భాగంగా 7 మంది గర్భిణీ స్త్రీలకు చైర్మన్ చంద్రా రెడ్డి ఒక్కొక్కరికి రూ 1000/- చొప్పున సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ సీడీపీఓ శారద, మున్సిపల్ మేనేజర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్స్ హరిబాబు, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి...

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు**



**హుజూరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి12 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కి ఆందోళన తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాధన కోసం పదవులు సైతం వదులుకొని మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగ నిలిచిన తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన ప్రముఖ సామాజికవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది నిబద్ధత కలిగిన రాజకీయవేత్త స్వాతంత్ర సమరయోధులు అని ఆయన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఎండి సలీం రమేష్ మల్లేష్ అశోక్ మహేందర్ సమ్మయ్య రాజు మురళి పాల్గొన్నారు.

## కరీంనగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో తక్కువ రుసుంతో ప్లేట్ లెట్స్ వైద్య సదుపాయం...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంక్ (రక్తనిధి) కార్యాలయంలో వైద్య సేవలో భాగంగా అత్యవసర ప్రాణాపాయ స్థితిలో రోగులకు రక్తంతో పాటు ప్లేట్ లెట్స్ వైద్య సదుపాయ సేవలను అత్యంత తక్కువ ధర 11,000 వేల రూపాయలకే అందిస్తున్నట్లు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇటీవల సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన తీవ్ర అనారోగ్యానికి గురవు తున్నారు. కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ లో రోగుల అనా రోగ్య సమస్యలను ఆసరా చేసుకుని అధిక ఫీజులు, అవసరమున్న లేకున్నా వివిధ టెస్టుల పేరుతో అధిక రుసుములు వసూలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలు, సామాన్య ప్రజల అవసరాలను గుర్తించి వైద్య సేవలో భాగంగా అవసరం ఉన్న రోగులకు అత్యంత తక్కువ ధరకే రక్తంతో పాటు ప్లేట్ లెట్స్ అందించే వైద్య సదుపాయం కల్పించడం జరిగింది అని, కేవలం సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ (ఎస్.డి.పి) 11,000 రూపాయలకే అందిస్తున్నట్లు, అదే విధంగా ఫ్రెష్ ఫ్రోజోన్ ప్లాస్మా 400 రూపాయలకు అందించడం జరుగుతుంది. కావున అవసరమున్న వారు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు ను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ సేవలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల, సెప్టెంబరు 21(పీసీడబ్ల్యూ న్యూస్):**ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మణీయమైనవని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శనివారం ఆయన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు చేసిన పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి, రాష్ట్రం వచ్చే వరకు ఏ పదవీ చేపట్టనని శపథంచేశారని పేర్కొన్నారు. రాజకీయంగా శాసనసభ సభ్యుడిగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటంలో మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి వారి వంతు నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## క్రీడాకారుల జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

**● మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి**



**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోనీ చల్లగరిగ ఉన్నత పాఠశాలలో ఘనంగా 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు నిర్వహించారు మండల ఎస్ జి ఎఫ్ చైర్మన్ విద్యాధికారి కోడెపాక రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన క్రీడాకారుల జీవిత చరిత్రను స్పూర్తిగా తీసుకొని క్రీడాకారులు క్రీడలు ఆడవలసిందిగా క్రీడాకారులను కోరారు అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలు 450 మంది విద్యార్థులు కబడ్డీ ఖో ఖో వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిట్యాల మండల సబ్ ఇన్స్పెక్టర్ షాఖన్ పాల్గొన్నారు ఎస్ జి ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరంగి రమేష్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కవిత కబడ్డీ క్రీడాకారుడు రబ్బాని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రహీం పాష సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు వేల్పుల రాజ్ కుమార్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ తెడ్డు స్వరుపరాణి ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్ సూదం సాంబమూర్తి ఎన్ లింగయ్య జి శ్రీనివాస్ భాస్కర్ సమ్మయ్య శ్రీనివాస్ రెడ్డి వెన్నెల ఉమా రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలను ఆరోగ్యవంతంగా తయారు చేయాలి: డాక్టర్ రాకేష్



**చిట్యాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కైలాపూర్ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డాక్టర్ రాకేష్ గారు హాజరై కార్యక్రమం యొక్క ఉద్దేశం పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరూ ప్రతినెల పిల్లల బరువు ఎత్తులు తీసుకొని పోషణను గుర్తించడం శామ్ మామ్ పిల్లలను గుర్తించడం ఆ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించడం అదనంగా ఆహారము తీసుకోవాలని చాలా చాలా తక్కువ బరువు ఉంటే ఎన్ ఆర్ సి కిరెఫర్ చేయడం చిన్నతనంలోనే ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తొందర్లోనే గుర్తించి ఆరోగ్యవంతంగా తయారు చేయడం గూర్చి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయప్రద సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్ కవిత రజిత ఏఎన్ఎం ఆశ వర్కర్ తల్లులు హాజరైనారు ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం మెడికల్ ఆఫీసర్ చేతుల మీదుగా చేయించడం జరిగిందండి థాంక్యూ

## విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ





**పెద్దమదూర్, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు పెద్దమదూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) మావేశం లో ముఖ్య అతిథి గా పెరియార్ ఎడ్యుకేషన్ సొసైటీ హైదరాబాద్(పూలే స్పోకెన్ ఇంగ్లీషు)అధ్యక్షులు కర్రె మల్లేశం (శాస్త్రవేత్త) వచ్చి పిల్లలకు..తల్లితండ్రులకు స్పోకెన్ ఇంగ్లిష్ ప్రాముఖ్యత వివరించి (30) రోజుల్లో మీకు స్పోకెన్ ఇంగ్లీషు వచ్చేలా మేం శిక్షణ ఇస్తామని..ఇంగ్లీష్ నేర్చుకోవడం పట్టుదల ఉంటే చాలా సులభం అని భరోసా కలిగించి స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలు పంపిణీ చేసారు..ఈ పుస్తకాల కు ఆర్థిక సహాయం పెద్దమదూర్ కు చెందిన మాజీ ఎంపీటీసీ జోగు భిక్షపతి చేసినారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ .. ఏ ఏ పి సి చైర్మన్ ఊర్మిళ, ఉపాధ్యాయ బృందం..గ్రామస్తులు సంపత్, రవి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు... అనంతరం స్కూల్ ఉపాధ్యాయులు మరియు పేరెంట్స్ సంయుక్తంగా కర్రె మల్లేశం గారిని శాలువాతో సత్కరించడం జరిగింది.

## ఓటర్ జాబితా అవగాహన సదస్సు

**- రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన సదస్సు..**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలకేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఓటర్ జాబితా అవగాహన సదస్సు నాయబ్ తహసీల్దార్ నరసింహ చారి,ఎంపీడీఓ తీగల శంకర్, ఎంపిఓ శ్రీనివాస్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మరణించిన ఓటరు వ్యక్తి కుటుంబ సభ్యుల నుండి డెత్ సర్టిఫికెట్ తీసుకొని వారిని ఓటర్ లిస్ట్ నుండి డిలీట్ చేయాలని, రాజకీయ పార్టీ నాయకులు కూడా ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఓటర్ లిస్టులో చేర్పులు మార్పులు ఉంటే అధికారులు చూసుకోవాలని, బి ఎల్ వో లు గ్రామాలలో ఇంటి ,ఇంటికి , తిరిగి ఓటరుకు ఏ వార్డులో ఓటుహక్కు ఉన్నదనేది తెలియజేయాలని, వారు సూచించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు చెప్పే సలహాలు, సూచనలు , పాటిస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు బొడ్డు సునీల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు న్యాత సుధాకర్, బీజేపీ నాయకులు కుర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబంకు ఆర్థిక సహాయం

**- దాతలకు రుణపడి ఉంటాం:సయ్యద్ వహీద్**



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం గ్రామం కు చెందిన చిన్నారి కంకణాల గీతిక గత కొన్ని రోజులుగా విష జ్వరంతో బాధపడుతూ ఎంజియం హాస్పిటల్ మరణించినది ఈ విషయాన్నీ బ్లడ్ డోనర్స్ ఉపాధ్యక్షులు మెరుగు హరీష్, బ్లడ్ డోనర్స్ కార్యదర్శి మల్యాల పవన్, మహమ్మద్ మున్నా ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ దాతల సహాయం తో 20,000 రూపాయలు సమాకూర్చి అట్టి రూపాయలను వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారికీ అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మల్యాల పవన్ మహమ్మద్ మున్నా అజాహార్ రాజేందర్ తాటి వంశీ బండారి హరికృష్ణ పలక యశ్వంత్ దుగిని నవీన్ రానుబోయిన రాజు ఆవులలక్ష్మీనారాయణ రెడ్డిరాము కుడుదుల సంతోష్ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు...






**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల అనుపు రములో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 193 మంది మరి యు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆదిత్య ఐ కేర్ హాస్పిటల్ కరీంనగర్ వారు దీనికి సహకారం అందించడం జరిగింది నేత్ర పరిరక్షణకు సలహాలు ఇవ్వడం జరిగింది తోమిటి సంతోష్ ప్రధానోపాధ్యాయులు జి విట్టల్ ఉపాధ్యాయులు కవిత రమేష్ దేవేందర్ మానువాడ శంకర్ కామిని రవీందర్ రమేష్ రజిత లక్ష్మీనారాయణ హరిత నీరజనికిత తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల

**- వైస్ చైర్మన్‌గా పిండి సత్యం**

**- గోపాలరావుపేట మార్కెట్ కమిటీ అధికారిక ఉత్తర్వులు..**



**రామడుగు, సెప్టెంబర్ 21(పీసీ డబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావు పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని శనివారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.. మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల వైస్ చైర్మన్ గా పిండి సత్యం డైరెక్టర్లుగా తౌర్రికొండ



నారాయణ జక్కుల బాబు పొన్నం కనకయ్య బడుగు ఎల్లయ్య పోడేటి శంకరయ్య కంది వేణుగోపాల్ రెడ్డి మొలుగూరి రాజశేఖర్ పురం శెట్టి లక్ష్మణ్ మేకల కుమారస్వామి కుంబాల రాజేశం కట్కూరు మల్లేశం బిక్కు మల్ల సత్యనారాయణ కొక్కరకుంట పిఎసిఎస్ అధ్యక్షులు జిల్లా మార్కెటింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధర గ్రామ ప్రత్యేక అధికారి నెంబర్లుగా కొనసాగుతారని ఉత్తర్వులు పేర్కొన్నారు..